



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం | 22 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08



# పొదలకుంటపై మౌనమేలా...?

కబ్జా ఆరోపణలపై సమగ్ర విచారణేది?

భూముల హద్దులు తేల్చి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలి

పొదలకుంట చెరువుపై కలెక్టర్ లేఖ, ధరణి రికార్డుల్లో నిషేధిత లావాదేవీల ప్రస్తావన

2021లోనే లేఅవుట్ అనుమతి రద్దు చేయాలని హెచ్ఎండీఏకు లేఖ

నేటికీ నిర్మాణాలు కొనసాగుతున్నాయా?

అధికారుల క్షేత్రస్థాయి తనిఖీ ఏది?

ఇళ్లు పూర్తయి తుది మెరుగుల పనులు

బహుళ అంతస్తుల నిర్మాణంపైనా స్పష్టత ఇవ్వాలి!

(సయ్యద్ మజీద్ అలీ)

**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వ రికార్డుల్లో ప్రశ్నలు.. క్షేత్ర స్థాయిలో నిర్మాణాలు.. అధికారుల నుంచి సమాధానాల కోసం ప్రజల ఎదురు చూపులు. చెరువుల పరిరక్షణపై ప్రభుత్వాలు, అధికారులు ఎన్నో ప్రకటనలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటి అమలు ఎలా ఉందనే ప్రశ్నలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ పరిధిలోని పొదలకుంట చెరువు వ్యవహారంతో మరోసారి

..మిగతా 2లో



# ప్రతి పేదింటికి ఇల్లు

మిర్యాలగూడకు మరో 1700 ఇందిరమ్మ ఇళ్లు

ప్రతి వార్డులో 25 ఇళ్లు

ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ దసరా శుభాకాంక్షలు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ప్రతి వార్డుకు 20 నుండి 25 ఇందిరమ్మ ఇళ్లు మంజురు చేయిస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ హామీ ఇచ్చారు. మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయదశమి (దసరా) వేడుకలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి

..మిగతా 2లో

# నార్లాపూర్ నుంచి ఎల్లూరులోకి నీరు

లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీరు

పాలమూరు ప్రాజెక్టులపై బీఆర్ఎస్ నిర్లక్ష్యం

పనులు పూర్తి కాకుండా నీటి విడుదల ఎలా?

బీఆర్ఎస్ నాయకులకు ఇంగిత జ్ఞానం లేదు

బీఆర్ఎస్ నేతల విమర్శలకు మంత్రి జూపల్లి కృష్ణారావు కౌంటర్



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** నార్లాపూర్ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టులపై నిర్లక్ష్యం చేశారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి

..మిగతా 2లో

## ప్రతి పేదింటికి ఇల్లు



**మొదటి పేజీ తరువాయి...**

శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులకు స్వీట్లు తినిపించి పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గానికి మరో 1,700ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కానున్నట్టు, ఉపగ్రహం ద్వారా అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం, పార్టీ, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డుల వారీగా సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇప్పటికే 3,000 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామని, మిర్యాలగూడ పట్టణానికి త్వరలో మరో 1,700 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. తెలంగాణలో ఉపగ్రహ సర్వే ఆధారంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. దీపావళి నాటికి పట్టణంలోని ప్రతి వార్డుకు 20 నుంచి 25 ఇళ్ల చొప్పున కేటాయించే ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన పేదలను గుర్తించి, సంబంధిత కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, టౌన్ ప్రెసిడెంట్ సమక్షంలో పారదర్శకంగా ఇళ్ల మంజూరు ప్రక్రియ చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు సాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ సూచించారు. చివరి ఎకరం వరకు సాగునీరు అందేలా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా వేసవిలో తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు సూచించారు. దీపావళి నాటికి మిర్యాలగూడ ఫ్లైఓవర్ పనులు ప్రారంబిస్తామన్నారు. మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి కీలకమైన ఫ్లైఓవర్ నిర్మాణ పనులను దీపావళి నాటికి రాష్ట్ర మంత్రులు పి. శ్రీనివాస్ రెడ్డి కె.వెంకట్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిలచే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి మిర్యాలగూడలోని పాత కాంగ్రెస్ పార్టీ భవనాన్ని తొలగించి, పార్టీ కార్యకలాపాలకు అనువుగా కార్యాలయం, పార్కింగ్ సదుపాయం, సమావేశ మందిరంతో కూడిన నూతన భవనాన్ని త్వరలో నిర్మించుకుందామని ఎమ్మెల్యే అన్నారు. సాగర్ రోడ్డులో ఉన్న ప్రముఖుల విగ్రహాలను అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఎన్ఎస్పీ గ్రౌండ్‌లోకి మార్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మిర్యాలగూడ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు, వీధి దీపాలు, ట్రాఫిక్ డివైడర్లకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపడతామన్నారు. పార్టీ క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

పార్టీ నిర్ణయాలు, ప్రోటోకాల్‌ను ప్రతి నాయకుడు, ప్రజాప్రతినిధి తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినా, ప్రోటోకాల్‌ను అతిక్రమించినా సంబంధిత విషయాలను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకునేలా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.

# “పొదలకుంటపై మౌనమేలా...?”

**మొదటి పేజీ తరువాయి...**

తెరపైకి వస్తున్నాయి. ఒకవైపు 2021లో అప్పటి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి హెచ్ఎండీఏకు వెళ్లిన అధికారిక లేఖ.. మరోవైపు భూమికి సంబంధించిన ధరణి రికార్డులు.. ఇంకోవైపు తాజాగా కనిపిస్తున్న నిర్మాణాలు! వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉంది.

**కలెక్టర్ లేఖలోనే చెరువు ఎఫ్‌టీఎల్ అంశం!**

2021 సంవత్సరంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ మెట్రోపాలిటన్ కమిషనర్‌కు లేఖ నంబర్ ద్వారా నివేదిక పంపించారు. పటాన్‌చెరు తహసీల్దార్ 2021 సంవత్సరంలో సమర్పించిన నివేదిక ఆధారంగా పొదలకుంట చెరువుకు సంబంధించిన అంశాలను కలెక్టర్ లేఖ ప్రస్తావించింది. ముత్తంగి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 389లో ఉన్న చెరువు ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్ ప్రాంతంలో నిర్మాణాలు జరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని, భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలు జరగకుండా చూడాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నివేదికలో కోరినట్లు లేఖలో వివరించారు. ఇది సాధారణ ఫిర్యాదు మాత్రమే కాదు. అధికారుల పరిశీలన, నివేదికల ఆధారంగా ఉన్నతాధికారులకు పంపిన అధికారిక సమాచారంగా దీనికి ప్రాధాన్యం ఉంది. అయితే ఆ లేఖలోని పాత వివరాలు, ప్రస్తుత భూముల స్థితి ఒకటేనని నిర్ధారించడానికి తాజా సర్వే నిర్వహించాలని పలువురు తెలుపుతున్నారు.

**స్లూయిస్ ధ్వంసం వ్యవహారం ఏమైంది?**

కలెక్టర్ లేఖలో పొదలకుంట చెరువు స్లూయిస్ ధ్వంసానికి సంబంధించిన అంశం కూడా ప్రస్తావించబడింది. పటాన్‌చెరు తహసీల్దార్ 2021 సంవత్సరంలో పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ కు అధికారిక లేఖ రాసి, ప్రభుత్వ ఆస్తి ధ్వంసంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరినట్లు పత్రంలో పేర్కొన్నారు. మరి ఆ ఫిర్యాదుపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? కేసు నమోదైందా? దర్యాప్తు పూర్తయిందా? ప్రభుత్వ ఆస్తికి జరిగిన నష్టాన్ని అంచనా వేశారా? చెరువు స్లూయిస్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారా? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇప్పటికీ సంబంధిత రికార్డుల్లోనే ఉండిపోకూడదు. ప్రజలకు తెలియజేయాలి.

**సర్వే నంబర్లు 372, 377పై లేఅవుట్ అనుమతి రద్దు చేయాలని సిఫార్సు!**

కలెక్టర్ లేఖలో ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 372, 377కు సంబంధించిన లేఅవుట్ అనుమతి, భూమి వినియోగ మార్పిడి అంశాలు కూడా ప్రస్తావించబడ్డాయి.

సంబంధిత భూములు పొదలకుంట చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతానికి సంబంధించిన సమస్యలో ఉన్నాయని నివేదికలో పేర్కొంటూ, ఆయా సర్వే నంబర్లకు సంబంధించి జారీ చేసిన లేఅవుట్ అనుమతిని రద్దు చేయాలని హెచ్ఎండీఏ కమిషనర్‌ను కోరినట్లు లేఖలో ఉంది. ఇక్కడే అత్యంత కీలకమైన ప్రశ్న తలెత్తుతోంది. అనుమతి రద్దు చేయాలని కలెక్టర్ కోరిన తరువాత హెచ్ఎండీఏ తీసుకున్న నిర్ణయం ఏమిటి? తుది ఉత్తర్వులు జారీ అయ్యాయా? ప్రస్తుత నిర్మాణాలకు ఏ అనుమతులు ఉన్నాయి. ఈ ప్రశ్నలకు సంబంధిత శాఖలు రికార్డుల ఆధారంగా సమాధానాలు ఇవ్వాలి.

**అప్పటి ధరణి రికార్డుల్లో ఏముంది?**

ధరణి వివరాల పత్రంలో సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇస్నాపూర్ గ్రామం, ఖాతా నంబర్ 1373, సర్వే నంబర్ 372/అ కు సంబంధించిన వివరాలు కనిపిస్తున్నాయి. ఆ పత్రం ప్రకారం ఈ వివరాలు భూమి రికార్డుల పరిశీలనకు ముఖ్యమైన ఆధారాలు. సర్వే నంబర్ 372/అ లోని భూమి రికార్డులు, 2021 కలెక్టర్ లేఖలో ప్రస్తావించిన భూభాగం, చెరువు ఎఫ్‌టీఎల్ సరిహద్దులు... ఈ మూడింటి మధ్య సంబంధాన్ని అధికారులు స్పష్టంగా నిర్ధారించాలి.

**పూర్తయిన ఇళ్లు.. తుదిమెరుగులు.. బహుళ అంతస్తుల నిర్మాణం!**

తాజాగా ఇళ్ల నిర్మాణాలు కనిపిస్తున్నాయి. కొన్ని ఇళ్లు పూర్తయినట్లు, మరికొన్ని తుదిమెరుగుల పనులు జరుగుతున్నట్లు దృశ్యాలు సూచిస్తున్నాయి. మరో బహుళ అంతస్తుల నిర్మాణానికి సంబంధించిన పనులు కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ దృశ్యాలు నిర్మాణాల అనుమతులు, సర్వే సరిహద్దులు, భూమి వినియోగంపై తక్షణ అధికారిక పరిశీలన అవసరాన్ని ముందుకు తెస్తున్నాయి. అయితే ఈ నిర్మాణాలన్నీ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని కలెక్టర్ తహసిల్దార్ నిర్ధారించారు. ఎఫ్‌టీఎల్, రక్షిత పరిధిలో నిర్మాణాలు ఉన్నట్లు నిర్ధారణ జరిగిన.. సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. చట్టబద్ధమైన అనుమతులతో ఉన్న నిర్మాణాల విషయంలోనూ రికార్డుల ఆధారంగానే నిర్ణయాలు తీసుకోవాలి.

**ప్రజలు అడుగుతున్న సూటి ప్రశ్నలు.. జవాబు ఇవ్వాల్సిందే...!**

2021లో కలెక్టర్ లేఖ పంపిన తరువాత హెచ్ఎండీఏ లేఅవుట్ అనుమతిపై తీసుకున్న తుది నిర్ణయం ఏమిటి?

పొదలకుంట చెరువు ఎఫ్‌టీఎల్ సరిహద్దులను తాజాగా అధికారికంగా సర్వే చేశారా?

సర్వే నంబర్లు 372/అ, 372, 377లకు సంబంధించిన భూముల రికార్డులు, అనుమతులు





ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నాయి?

ధరణి రికార్డుల్లో సర్వే నంబర్ 372/అ నిషేధిత లావాదేవీల జాబితాలో ఉన్నట్లు కనిపించడానికి కారణం ఏమిటి?

స్లూయిస్ ధ్వంసంపై 2021లో పంపిన పోలీసు ఫిర్యాదుపై తీసుకున్న చర్యలేమిటి?

ప్రస్తుతం కనిపిస్తున్న నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? వాటి సర్వే నంబర్లు ఏమిటి?

ఎఫ్‌టీఎల్ పరిధిలో ఏవైనా నిర్మాణాలు ఉన్నట్లు తేలితే వాటిపై తీసుకున్న చర్యలేమిటి?

చెరువు నీటి ప్రవాహ మార్గాలు, ప్రభుత్వ భూమి, చెరువు ఆస్తులను పరిరక్షించేందుకు ప్రస్తుత అధికారులు చేపట్టిన చర్యలేమిటి?

**గత లేఖలకు కొనసాగింపుగా ప్రస్తుత చర్యలు ఎక్కడ?**

ఇస్నాపూర్ ప్రస్తుతం పురపాలక సంఘంగా కొనసాగుతున్న నేపథ్యంలో, గత గ్రామపంచాయతీ కాలానికి సంబంధించిన రికార్డులు, ప్రస్తుత పురపాలక రికార్డులు, రెవెన్యూ శాఖ భూమి వివరాలు, నీటిపారుదల శాఖ ఎఫ్‌టీఎల్ మ్యాప్, హెచ్ఎండీఏ అనుమతులు అన్నింటినీ సమగ్రంగా పరిశీలించాలి. రికార్డులు, క్షేత్రస్థాయి కొలతలు, అనుమతులు సరిపోల్చిన తరువాతే వాస్తవ పరిస్థితి కబ్జాకు గురైందని స్పష్టమౌతోందని పలువురు తెలుపుతున్నారు. పొదలకుంట చెరువు విషయంలో ప్రజలకు కావాల్సింది స్పష్టమైన సమాధానం. చెరువు ఎఫ్‌టీఎల్ ఎక్కడివరకు ఉంది? ఏ భూములు దాని పరిధిలోకి వస్తున్నాయి? ఏ నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయి? ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఈ ప్రశ్నలకు సంబంధిత శాఖలు సమగ్ర నివేదికతో ముందుకు రావాలి. ప్రభుత్వ చెరువుల పరిరక్షణ అనేది కేవలం కాగితాలపై ఉండే బాధ్యత కాదు...ప్రజా ప్రయోజనాలను కాపాడే కార్యాచరణగా కనిపించాలి. చెరువుల రక్షణలో నిర్లక్ష్యానికి తావుండకూడదు. వాస్తవాలు దాచకుండా, ఆధారాలతో ప్రజల ముందుంచాలి. పొదలకుంట చెరువు వ్యవహారంపై ఉన్న అనుమానాలకు.. వాస్తవంగా పొదలకుంట కబ్జాకు గురైందని ఆధారాలతో సహా మీ ముందుకు ప్రత్యేక కథనం అక్షిత తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురించడం జరుగుతోంది. అధికారిక రికార్డులే తుది సమాధానం చెప్పాలి.

# నార్లాపూర్ నుంచి ఎల్లూరులోకి నీరు

**మొదటి పేజీ తరువాయి...**

చేయకుండా వదిలేసిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు నీటిని విడుదల చేయాలని కోరడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. నార్లాపూర్ నుంచి ఎల్లూరు రిజర్వాయర్ లోకి మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి ఎల్లూరు రిజర్వాయర్ నుంచి 1000 క్యూసెక్కుల ద్వారా మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి నియోజకవర్గాల్లో అదనంగా లక్ష ఎకరాలకు సాగునీటి సదుపాయం కలగనుందని వివరించారు. సాగునీటితో పాటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు.

నార్లాపూర్ నుంచి ఏదుల వరకు కాలువల తవ్వకం, బ్రిడ్జిల నిర్మాణం సహా కీలక పనులు ఇంకా కొనసాగుతున్నాయని, అవి పూర్తికాకుండా నీటిని విడుదల చేస్తే ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. గతంలో అసంపూర్తిగా వదిలేసిన పనులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తోందని, క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోకుండా బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం సరికాదని అన్నారు. నార్లాపూర్ నుంచి ఏదుల వరకు కాలువల పనులు ఇంకా పూర్తికావాల్సి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మార్గమధ్యంలో మూడు చోట్ల తండు తవ్వకాలు చేపట్టాల్సి ఉండటంతోపాటు బ్రిడ్జిల నిర్మాణం కూడా కొనసాగుతోందన్నారు. కొన్ని ప్రాంతాల్లో రాతి నేల ఉండటంతో తవ్వకాలకు సమయం పడుతోందని వివరించారు. ఈ పనులు పూర్తికాకుండా నీటిని విడుదల చేస్తే మధ్యలోనే నిలిచిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కాలువల నిర్మాణం పూర్తిచేసి నీటిని సజావుగా ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్ నుంచి ఏదుల వరకు చేపట్టాల్సిన పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిచేసి ఉంటే ప్రస్తుత పరిస్థితి ఎదురయ్యేది కాదని జూపల్లి అన్నారు. ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించి వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని సూచించారు. గాలి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. అసంపూర్తి పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### వారి సేవలు స్ఫూర్తిదాయకం

### కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌష్ ఆలం







**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, , పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, పేర్కొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అడిషనల్ డీసీపీ వెంకటరమణ విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల నామావళిని చదివి వినిపించి గౌరవ వందనం సమర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. జిల్లా యంత్రాంగానికి పోలీస్ శాఖ వెన్నెముక వంటిదని, శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు, వారి పిల్లల విద్యాభివృద్ధి, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, దేశ సమగ్రత, అంతర్గత భద్రత, ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అమరవీరుల త్యాగాలు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు అంకితభావంతో సేవలందించడమే వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని పేర్కొన్నారు.

అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం వారికి అందాల్సిన నష్టపరిహారాలను పూర్తి స్థాయిలో అందేలా చూస్తామన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 21 నుంచి 31 వరకు కమిషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, లఘు చిత్రాల పోటీలు, విద్యార్థులు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొని పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.

# వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు అండగా ఉంటా

### పేదలు ఉంటున్న భూములపై కాజీపేట మాజీ కార్పొరేటర్ కన్ను...

### వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి, పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వాలి

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్...



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పేదల పొట్టగొట్టాలని చూస్తే సహించేది లేదని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. బుధవారం రోజున హన్మకొండ వడ్డేపల్లిలోని ఆయన నివాసంలో వైఎస్సార్ నగర్ గుడిసెవాసులు వినయ్ భాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలిసి, తమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు.

ఈ మేరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన కాజీపేట మాజీ కార్పొరేటర్ తన అనుచరులను ఉసిగొలుపుతూ



తమను బెదిరిస్తున్నారని,నిరంతరం భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఆ విలువైన స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితులు ఆయనకు ఒక లిఖితపూర్వక వినతిపత్రాన్ని అందజేసి, న్యాయం చేయాలని వేడుకున్నారు.

ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్సార్ నగర్‌లో పేద ప్రజలు నివాసముంటున్న భూములపై కొందరు బడా బాబులు, పెద్దల కన్ను పడిందని విమర్శించారు.

సీలింగ్ యాక్ట్‌లో ఉన్న ఈ భూముల్లో జరిగిన నిర్మాణాలకు గత ప్రభుత్వ హయాంలో ఎటువంటి అనుమతులు రాలేదని, ఇప్పుడు ఈ కాంగ్రెస్ పాలనలో కొన్ని నిర్మాణాలకు అనుమతులు వచ్చాయంటే ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు అవినీతి పరులతో ములాఖత్ అయ్యారని అర్థమవుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో పేదలకు మేలు చేయడం పక్కనబెట్టి, వారి గుడిసెలను దౌర్జన్యంగా కూల్చుతూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.గుడిసెవాసులను పేదలను బెదిరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గుడిసెవాసులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

వైఎస్సార్ నగర్‌లో నివసిస్తున్న అర్హులైన గుడిసెవాసులందరికీ తక్షణమే ప్రభుత్వ పట్టాలు పంపిణీ చేయాలని, వారందరికీ అక్కడే పక్కా ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద ప్రజల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో పోరాడుతుందని, బాధితులకు న్యాయం జరిగే వరకు తాము విశ్రమించబోమని వినయ్ భాస్కర్ ఈ సందర్భంగా గుడిసెవాసులకు పూర్తి భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నగర్ కాలనీవాసులు, మహిళలు మరియు స్థానిక బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చైర్మన్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి...



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** ఈ రోజు నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అషు ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న చైర్మన్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, టోర్నమెంట్‌ను ప్రారంభించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్యం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు.

చైర్మన్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్లకు వారు శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్పీ రాజు, కత్తి నరేందర్, ఆకుల రామకృష్ణ, లక్కాకుల హరీష్, మాజీ కౌన్సిలర్ ధర్మాజీ గారి శ్రీనివాస్,డీసీసీ జనరల్ సెక్రటరీ జునైద్ మెమన్,సయ్యద్ అర్షద్, మొహమ్మద్ అతేషామ్, మరియు ఫహీం ఖాన్, సోహెల్, మన్సూర్, అజీమ్, నవీద్, రోహిత్, సాయి, అల్మాస్, వంశీ,ఆర్గనైజర్ సయ్యద్ రేహన్, అన్వర్ ఖాన్, సోను పాల్గొన్నారు.

## అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

### చివరి తేదీ నవంబర్ 06

### సత్తుపల్లి లో ఇస్లామిక్ మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ...



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** అర్హులైన పట్టభద్రులు (01-11-2023 వరపు డిగ్రీ పట్టా పొందిన వారు)తుది గడువులోగా (గడువు తేదీ 06-11-2026 వరకు)ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని ఇస్లామిక్ మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ తెలియజేశారు.మంగళవారం రోజు సత్తుపల్లి పట్టణంలోని స్థానిక జామే మసీదు ప్రాంగణంలో జరిగిన ఒక ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ డిగ్రీ, బీటెక్ తదితర డిగ్రీలు పూర్తి చేసిన పట్టభద్రులు స్త్రీ పురుషులు ఎవరైనా సరే ఎన్నికల సంఘం ప్రకటించిన గడువులోగా తమ యొక్క ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు.డిగ్రీ మెమో,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,ఓటరు కార్డు,సెల్ నెంబర్ కలిగి ఉండాలని,గతంలో ఓటు హక్కు ఉన్న వారు ఫామ్ -18 లో తమ ఓటు నమోదు చేసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జామే మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, సెక్రెటరీ యండి కమల్ పాషా,ఉపాధ్యక్షుడు షేక్ యూసఫ్, మజీద్, నాగుల్ మీరా, షేక్ ఇబ్రహీం వలీ, షేక్ బుడెన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఎన్ఎంఎంఎస్ ప్రత్యేక శిక్షణ తరగతులు




**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఎంపికైన విద్యార్థులకు నేటి నుండి పది రోజులపాటు రెసిడెన్షియల్ స్థాయిలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని శ్రీ లలితాంబికా తపోవనం సమీపంలో నిష్ణాతులైన అధ్యాపకుల బృందం ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగనుంది. ఈ నెల 11వ తేదీన ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల, మరియు మాడ్రెన్ హైస్కూల్ లో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్ష ద్వారా 150 మంది విద్యార్థులను ప్రత్యేక శిక్షణకు ఎంపిక చేసినట్లు మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ సమన్వయకర్త రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్ఎంఎంఎస్ పరీక్షలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంతోపాటు, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందేలా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు అక్టోబర్ 22న ఉదయం 10 గంటలలోపు శిక్షణ కేంద్రానికి చేరుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## కాలం తీరిన మందులు డిస్పోజ్ చేయాలి

**ఫోర్ట్ వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి**



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి బుధవారం ఫోర్ట్ వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆసుపత్రిలోని అన్ని గదులను శుభ్రంగా, క్రమపద్ధతిలో నిర్వహించాలని వైద్యాధికారికి సూచించారు.

అదేవిధంగా, ఆసుపత్రిలోని మందులను క్రమపద్ధతిలో అమర్చాలని, మందుల నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, గడువు ముగిసిన మందులను వినియోగించకుండా వాటిని ఇతర మందుల నుంచి వేరుగా ఉంచి, నిబంధనల ప్రకారం సురక్షితంగా డిస్పోస్ చేయాలని ఆదేశించారు.

ఆసుపత్రి ప్రాంగణం, మందుల నిల్వలు, గదుల నిర్వహణ, మొత్తం పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య కేంద్రాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని వైద్యాధికారికి స్పష్టం చేశారు.

ఈ తనిఖీలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ వేద కిరణ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం..

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**పోలీసు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు**



**ఆదిలాబాద్/ ఇచ్చోడ అక్షిత న్యూస్:** విధి నిర్వహణ లో శత్రువులతో పోరాడి అసు వులు బాసిన పోలీసు అమ ర వీరుల త్యాగాలు చిరస్మరణీయని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీసు ఫ్లాగ్ డే) బుధవారం జిల్లా కేంద్రం లోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. తమ ప్రాణా లను సైతం లెక్కచేయ కుండా విధి నిర్వహణలో ఒక పోలీసు వ్యవస్థనే ఇత రుల కోసం ప్రాణాలను సైతం అర్పిస్తుందని పేర్కొ న్నారు. పోలీసులు నిస్వార్థ మైన సేవలను అందిస్తారని వారికి ప్రతి ఒక్కరూ సహక రిస్తూ నేర నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించా లని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ మాట్లాడారు. ప్రస్తుత జిల్లా ప్రశాంత వాతా వరణానికి కారణం ఒకప్పటి అమర వీరుల ప్రాణ త్యాగా ల ఫలితమేనని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు 50 మంది పోలీసు అధికారులు సిబ్బంది సంఘ విద్రో హాశక్తులతో పోరాడి ప్రాణాలను కోల్పోయారని ఎస్పీ తెలిపారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించే దిశగా జిల్లా పరిపాలన, పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ ఏడాది దేశ రక్షణ, విధి నిర్వహణ లో 154 మంది పోలీసు సిబ్బంది, అధికారుల పేర్లను అదనపు ఎస్పీ పరిపాలన పి మౌనిక చదువుతూ స్మరిం చుకున్నారు. ఈ కార్యక్రమా నికి విశిష్ట అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు తో పాటు ముఖ్య అతిథులుగా ఎంపీ గోడం నగేష్, అదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్మన్ బండారి అనూష పాల్గొని, అమర వీరుల స్తూపం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

అమర వీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మీ కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రెండవ బెటాలియన్ కమాండెంట్ బి. వెంకటేశ్వర రెడ్డి, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, ఆదిలాబాద్ జిల్లా సర్కిల్ ఇన్ స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, రెండవ బెటాలి యన్ అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులు, అమర వీరుల కుటుంబ సభ్యులు సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి, విద్యుత్ కొరతకు అవకాశం..

**నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి: ఎమ్మెల్యే నాయిని**



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం కారణంగా నీటి ఎద్దడి, విద్యుత్ కొరత ఎదురయ్యే పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, నీరు, విద్యుత్‌ను అవసరమైన మేరకే వినియోగిస్తూ పొదుపు చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఎల్‌నినో ప్రభావం ఒక రాష్ట్రానికో, ఒక దేశానికో పరిమితం కాదని, ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ నీరు, విద్యుత్ వినియోగంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తూ చర్యలు చేపడుతున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా నెలకొనే వాతావరణ పరిస్థితుల ప్రభావం విద్యుత్ సరఫరాపై పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ నీటిని వృథా చేయకుండా వినియోగించాలని, అవసరం లేని సమయంలో విద్యుత్ పరికరాలను ఆపివేయాలని కోరారు.

ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు ప్రజల్లో అవగాహన అవసరమని, ప్రతి ఒక్కరూ నీరు, విద్యుత్ పొదుపును సామాజిక బాధ్యతగా భావించి ఆచరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ఆదివాసీల సమస్యలపై పట్టింపు లేని ఐటీడీఏ..



**భద్రాచలం అక్షిత న్యూస్:** భద్రాచలం ఐటిడిఎ ధర్నా చౌక్ లో గత పది రోజులుగా ఆదివాసీల దీర్ఘకాలిక భూమి సమస్యలు పుష్కరించాలంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఐ టి డి ఏ, పి,వో పట్టించుకోకుండా మాకు ఎటువంటి సంబంధం లేదు అనే ధోరణిలో భద్రాచలం ఐ టి డిఏ,పి ఓ వ్యవహరిస్తున్నారని గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సొందే వీరయ్య విమర్శించారు..

సర్వే నెంబర్ 83 ఐటీడీఏ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమి గతంలో ఆ భూమిలో( ఎలిప్యాడ్) గా కేటాయించారని ప్రస్తుతం ఆ భూమి గిరిజనేతరుల చేతుల కబ్జాలో ఉన్నదని దానిపై ఐటీడీఏ పీవో విచారణ చేయాలని మెమోరాండం ఇచ్చినా ఉలుకు పలుకు లేని ఐ.టి. డి. ఏ.. పిఓ... ఆదివాసి ఉద్యమాలను గౌరవించని ఐటిడిఏపిఓ భద్రాచలం ఐ..టి.డి.ఏ.పిఓ.. గా కొనసాగడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు.

షెడ్యూల్ ప్రాంతాలలో రాజ్యాంగ హక్కుల కోసం ఆదివాసి సంఘాలు ఉద్యమాలు చేస్తుంటే.. ప్రభుత్వ యంత్రాంగం ఆదివాసుల సమస్యలపై అది రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎలాంటి వివరణ ఇవ్వకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఆదివాసీలు నాయకులు..పాయం సత్యనారాయణ . పూణెం సాయిదొర.. కల్లూరు కిషోర్.. కల్లూరి సమ్మయ్య శ్యామల రాజబాబు. .. పూణెం నాగేశ్వరరావు. సున్నం సుబ్బయ్య.. పాయం సన్యాసి... కుంజ లక్ష్మయ్య.. పసుపులేటి శ్రీను.. ముక్తి. జనార్ధన్ రావు. గట్టుపల్లి పూర్ణ. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్34, ఎల్35 ఎల్36 లిఫ్ట్‌ల ద్వారా వెంటనే

# సాగునీరు విడుదల చేయాలి

**ఎండుతున్న పంటలను కాపాడాలి**

**చెరువులు నిండేదాకా సాగర్ నీరు ఆగొద్దు... రైతులకు అన్యాయం జరగొద్దు!**

**నడిగూడెం ఇరిగేషన్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నేతల ధర్నా,నిరసన**

**ఉప కార్య నిర్వహణ ఇంజనీర్ కు వినతిపత్రం అందచేత**

**మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**



**నడిగూడెం, అక్షిత న్యూస్:** నడిగూడెం మండల రైతాంగానికి తక్షణమే సాగునీరు అందించి, ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నడిగూడెం మండల కేంద్రంలోని నీటిపారుదల శాఖ ఉప కార్యనిర్వాహక ఇరిగేషన్ కార్యాలయం వద్ద రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాగునీటి సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేసి అధికారులకు వినతి పత్రం అందించారు. ఎల్34, ఎల్35, ఎల్36 లిఫ్ట్‌ల ద్వారా వెంటనే నీటిని విడుదల చేసి, నడిగూడెం మండలంలోని ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. అప్పులు చేసి రైతులు పంటలు పండిస్తున్న సమయంలో సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొనడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, అధికారులు ఇకనైనా స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం రైతుల సాగునీటి సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పంటలు సాగు చేసిన రైతులకు సకాలంలో నీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందుబాటులో ఉన్న లిఫ్ట్‌లు, ప్రాజెక్టులు, కాలువల ద్వారా నీటిని విడుదల చేసి పంటలను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నడిగూడెం ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తుంటే, నీటిని పక్కనే ఉన్న ఖమ్మం జిల్లా పాలేరు ప్రాంతానికి తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా నీటి పంపిణీ చేపట్టడం వల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. “మత్తు నిద్రలో ఉన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికైనా మేల్కొని నడిగూడెం రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించాలి” అని బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. చెరువులు నిండి పంటలకు నీరు అందుతుందని ఆశించిన రైతులకు నిరాశ ఎదురవుతోందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎల్34, ఎల్35 ఎల్36 తదితర లిఫ్ట్‌ల ద్వారా సమృద్ధిగా నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రకటనలు చేయడం కంటే, క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడే చర్యలు తీసుకోవడం ముఖ్యమని ఆయన అన్నారు. ఇప్పటికే సాగు చేసిన పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను సమర్థంగా వినియోగించి, చెరువులను నింపి, ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. సాగునీటి సమస్యపై ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు నీటిపారుదల శాఖ అధికారికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరారు.

# పోలీసు అమరులకు ఘన నివాళి

**విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలు,ధైర్య సాహసాలు స్ఫూర్తిదాయకం**

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, అక్షిత బ్యూరో:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్ అమరుల స్తూపం వద్ద వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపీఎస్ పోలీసు అమరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వారిని స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు.

దేశ రక్షణ కోసం, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద,

పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఐపీఎస్, అమరవీరుల కుటుంబ సభ్యులు,అధికారులు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల ధైర్యం, కర్తవ్యనిష్ఠ, అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

ఆదేవిదంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధినిర్వహణలో ఇప్పటివరకు 25 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది అమరులయ్యారని.

ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన



పోలీస్ అమరవీరులందరికీ ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు గౌరవాభివందనాలు తెలియజేశారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల భద్రత, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అడిషనల్ డిసిపి పరిపాలన రాయల ప్రభాకర్ రావు, పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి నవరాత్రి అన్నదాన కార్యక్రమం



**భద్రాచలం, అక్షిత న్యూస్ :** భద్రాచలంలో శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి దసరా నవరాత్రుల పవిత్ర సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేసి అమ్మవారి సేవలో భాగస్వాములయ్యారు.

ఈ అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, దంపతులు నవరాత్రుల పవిత్ర సమయంలో అన్నదానం నిర్వహించడం ద్వారా సేవాభావాన్ని, ఆధ్యాత్మికతను, మానవత్వాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు విచ్చేసి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ రాజు, కొడాలా శ్రీనివాస్ భాస్కరరావు, చంటి, గిరి, రాంబాబు, వెంకటేశ్వరరావు . పొట్ల వెంకటరమణ.అన్నెం రామిరెడ్డి, రాచమల్ల రాము బండారు సుధాకర్ రావు.తుమ్మల రాణి. కట్టా కళ్యాణి. ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు..

అన్నదానం మహాదానమనే గొప్ప సందేశంతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం భక్తుల్లో ఆనందాన్ని నింపింది. దసరా నవరాత్రుల సందర్భంగా ఇటువంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## జర్నలిస్టు కుటుంబానికి మిత్రుల ఆర్థిక చేయూత

**మానవత్వాన్ని చాటిన 2007--08 పదో తరగతి పూర్వ విద్యార్థులు**



**పెద్దవంగర, (అక్షిత న్యూస్):** ఇటీవల మృతి చెందిన జర్నలిస్టు చింతల ఐలయ్య కుటుంబానికి ఆయనతో కలిసి 2007--2008 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు.ఐలయ్య కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణంలో తమ వంతు బాధ్యతగా రూ.36,000 ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

తమతో కలిసి చదువుకున్న మిత్రుడు ఇక లేడనే బాధలో ఉన్న సహచరులు, ఆయన కుటుంబానికి ఆర్థిక సాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి,ధైర్యం చెప్పారు. కష్టకాలంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడం ద్వారా స్నేహానికి, ఆత్మీయతకు నిజమైన అర్థాన్ని చాటిచెప్పారు.

ఈ ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులందరికీ చింతల ఐలయ్య కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

## ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీలో ఘనంగా అమ్మవారి నవరాత్రుల మహోత్సవం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ ప్రెసిడెంట్ అట్టేపల్లి రామప్రభు అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రులను పురస్కరించుకుని ఘనంగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు, మహిళలు మరియు చుట్టుపక్కల కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులందరూ అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో అమ్మవారి నవరాత్రుల వేడుకలు వైభవంగా జరిగాయి.

## క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్‌గా ఎస్ఎస్ఎస్ వారియర్స్ టీం

### రన్నర్ గా సేవాలాల్ టీం



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కె ఎన్ పి సీజన్ - 6 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ నెల 17 నుండి 20 వరకు నిర్వహించిన క్రికెట్ పోటిల్లో సుమారు 20 టీంలు, 8 జట్టులు పాల్గొన్నాయి. 8 మంది ఫ్రాంజెస్ లు 8 జట్టులను కొనుగోలు చేశారు. 4 రోజులు హోరా హోరిగా నడిచిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం సాయంత్రానికి ముగిసాయి. చివరి ఫైనల్ కు ఎస్ ఎస్ ఎస్ వారియర్స్, సేవాలాల్ జట్టులు చేరాయి. ఈ రెండు టీంలు హోరా హోరిగా తలపడ్డాయి. ఈ పోటిల్లో సేవాలాల్ టీం 10 ఓవర్లకు గాను 6 వికెట్లు కోల్పోయి 67 పరుగులు తిశారు. ఎస్ ఎస్ ఎస్ వారియర్స్ టీం ఒక వికెట్ నష్టంతో 5 ఓవర్లలోనే టార్గెట్ ను పూర్తి చేసి విజేతలుగా నిలిచారు. విన్నర్ గా ఎస్ ఎస్ ఎస్ వారియర్స్ టీం వారియర్స్ టీం నిలిచింది. రన్నర్ గా సేవాలాల్ టీం కైవసం చేసుకుంది. గెలుపొందిన విన్నర్ విజేతలకు 15 వేల నగదును గ్రామ సర్పంచ్ బొంతం శిరీష సాయి, షీల్డ్ ను భరత్ కుమార్ రెడ్డి దాతలుగా నిలిచి విన్నర్ కు అందజేశారు. అదేవిదంగా రన్నర్ విజేతలకు 8 వేల నగదును రాసమోని జ్యోతి విజయ్ కుమార్, షీల్డ్ ను భరత్ కుమార్ రెడ్డి దాతలుగా నిలిచి నగదుతో పాటు, షీల్డ్ ను అందజేశారు. మ్యాచ్ మొత్తంలో మంచి బ్యాట్మాన్ అక్షయ్, మంచి బోలర్ శ్రీకాంత్, శివకు అదేవిదంగా అంపైర్స్, కామెంట్రీ, టోర్నమెంట్ కు సహకరించిన వారికి కూడా బహుమతులను అందజేశారు. మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన అంబేద్కర్ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులను గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రావుల కరుణాకర్ రెడ్డి, రావుల గోపాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పెద్ద కుర్మయ్య, కొండిగారి నాగరాజు, సాయిరాం, దారమోని బాలరాజు, వార్డు సభ్యులు చిన్న వెంకటయ్య, రాములు యాదవ్, తోట తిరుమల్, కొత్త శ్రీధర్, తోకలి గిరి, నిర్వాహకులు సంతోష్, గణేష్, ధనుష్, నివాస్, కిరణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

### సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్

### విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ అక్షిత బ్యూరో:** శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం అక్టోబర్ 21 పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మెదక్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, తో కలిసి కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు. ముందుగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా... విధులను నిర్వహిస్తూ అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని కలెక్టర్ ఫాతిమాసింగ్ గుర్తు చేశారు. విరామం లేకుండా అనునిత్యం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా జిల్లా లో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో అలాగే.... అకాల వర్షం వచ్చినప్పుడు... ప్రకృతి విపత్తులు తలెత్తినప్పుడు తదితర సందర్భలల్లోప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ అధికారులు భాగస్వామ్యం అవుతున్నారన్నారు ప్రతి రోజు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టీ



ధైర్యంగా ముందుకు వెళ్లే పోలీస్ అధికారులు స్ఫూర్తిదయాకమన్నారు. పోలీస్ అమరుల త్యాగాలను వృధా కానివ్వకుండా, వారి స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం గా విధుల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా లో శాంతిభద్రతలు నెలకొని ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ... అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థులను పట్టుకుంటున్నారన్నారు

అమరవీరుల కుటుంబాలకు గిఫ్ట్ ప్యాక్ లు కలెక్టర్ ,ఎస్పీఅందించారు.

వ్యాచారచన పోటీలలో ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు

ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ డీవి శ్రీనివాసరావు అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,సిఐలు, ఎస్హెచ్ఓ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి 25 గుంటల భూమి విరాళం

### దాతగా దుస్సా వెంకట రామ నరసయ్య



**చిలుకూరు, అక్టోబర్ 21 ,(అక్షిత న్యూస్):** చిలుకూరు మండలం ఆచార్యులగూడెం గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన దుస్స వెంకట రామనరసయ్య 25 గుంటల వ్యవసాయ భూమిని బుధవారం విరాళంగా అందజేశారు. గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపడేందుకు సబ్‌స్టేషన్ నిర్మాణం దోహదపడుతుందనే ఉద్దేశంతో ఆయన భూమిని అందించేందుకు ముందుకొచ్చారు.

గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ భూమిని విరాళంగా ఇవ్వడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**భూమి దాతకు అభినందనలు**

గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి, విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం విలువైన 25 గుంటల భూమిని విరాళంగా అందించిన దుస్స వెంకట రామనరసయ్య సేవాభావం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామాభివృద్ధికి ఆయన అందించిన ఈ సహకారం మరువలేనిదని, ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ్డుపల్లి లక్ష్మి బిక్షం, ఉప సర్పంచ్ నిమ్మాది. విరబాబు, మోలారిశెట్టి.రాంబాబు,గట్టువిరయ్య,సారెడ్డి.నర్సిరెడ్డి, మైలారిశెట్టి. చిన్నయలమందయ్య,ముషి.శ్రీనివాస్,బొల్లె పల్లి.రామయ్య,మైలారిశెట్టి.వెంకయ్య,ముషి.రామయ్య, లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి,కె.విరయ్య,బిక్షం, వినోద్ రెడ్డి, ఆదినారాయణ,ఎ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆరోగ్యమే కుటుంబానికి సంపద

### బీపీ, మధుమేహ బాధితులు మందులు మరిచిపోవద్దు

### దసరా వేడుకల్లో జగ్గారెడ్డి సందేశం.. సంగారెడ్డిలో వైభవంగా విజయదశమి సంబరాలు



**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** కుటుంబంలో రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న తల్లిదండ్రులు ఉంటే వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జగ్గారెడ్డి సూచించారు. వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా తీసుకునేలా కుటుంబ సభ్యులు శ్రద్ధ చూపాలని కోరారు. ప్రతిరోజూ దేవుడిని పూజించే ముందే ఆరోగ్యానికి అవసరమైన మందులు వేసుకోవాలని ఆయన సూచించారు. వృద్ధుల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, వారి అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి తగిన సంరక్షణ అందించాలని అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ క్రీడామైదానంలో నిర్వహించిన విజయదశమి వేడుకల్లో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

**సంప్రదాయబద్ధంగా ప్రారంభమైన వేడుకలు**

సంగారెడ్డి పట్టణంలో విజయదశమి సంబరాలు అట్టహాసంగా జరిగాయి. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే వేడుకలకు ఈసారి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పట్టణంలోని రామాలయంలో భజన కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. భజన మండలి సభ్యులు, భక్తులతో కలిసి జగ్గారెడ్డి భజనలో పాల్గొన్నారు. అనంతరం సంప్రదాయబద్ధంగా రామాలయం నుంచి అంబేద్కర్ క్రీడామైదానం వరకు ఊరేగింపుగా చేరుకున్నారు. మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో మహేశ్వరశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన రావణ దహనం ప్రజలను ఆకట్టుకుంది. బాణసంచా వెలుగులు, డ్రోన్ల ప్రదర్శన వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. ప్రముఖ సినీ నేపథ్య గాయకుల సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది.

**ప్రజల ఆదరణతోనే ఈ స్థాయికి వచ్చా**

వేడుకల్లో జగ్గారెడ్డి మాట్లాడుతూ, సంగారెడ్డి ప్రజలతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నాలుగు దశాబ్దాల క్రితం ఇదే మైదానంలో స్నేహితులతో కలిసి దసరా వేడుకల్లో పాల్గొన్న రోజులను స్మరించుకున్నారు. అప్పటి నుంచి నేటి వరకు ప్రజలతో తన అనుబంధం కొనసాగుతోందని తెలిపారు. తనను కౌన్సిలర్ స్థాయి నుంచి ఈ స్థాయికి తీసుకొచ్చింది సంగారెడ్డి ప్రజలేనని పేర్కొన్నారు.

ప్రతి ఏటా ప్రజలతో కలిసి పండుగలు జరుపుకోవడానికి తన వంతు ఖర్చు చేస్తున్నానని



చెప్పారు. దసరా వేడుకల వేదికను ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోలేదని, ఈ వేదికపై ఓట్లు అడగకుండా తన మనసులోని మాటలను ప్రజలతో పంచుకుంటానని వివరించారు.

**ప్రజలందరూ నా కుటుంబ సభ్యులే**

తనకు కుటుంబమంటే భార్యాపిల్లలకే పరిమితం కాదని, సంగారెడ్డి ప్రజలందరినీ కుటుంబ సభ్యులుగా భావిస్తానని జగ్గారెడ్డి అన్నారు. ప్రజలతో కలిసి పండుగలు జరుపుకోవడం తనకు ఎంతో ఆనందాన్నిస్తుందని తెలిపారు. కుటుంబంలోని పెద్దల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు. రక్తపోటు, మధుమేహం ఉన్నవారు వైద్యుల సూచనలను పాటిస్తూ మందులు క్రమం తప్పకుండా వాడాలని, ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని కోరారు. వ్యాధులు ముదిరిన తర్వాత చికిత్స కోసం ఎంత ఖర్చు చేసినా గతంలో ఉన్న ఆరోగ్యాన్ని తిరిగి పొందడం కష్టమవుతుందని అన్నారు. పండుగలు కుటుంబ సభ్యులను ఒకచోట చేర్చి ప్రేమానురాగాలను పెంపొందిస్తాయని పేర్కొంటూ, పెద్దలను గౌరవించడం, వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి కుటుంబం ప్రథమ కర్తవ్యంగా భావించాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. సంప్రదాయబద్ధమైన పూజలు, రావణ దహనం, సంగీత కార్యక్రమాల నడుమ సంగారెడ్డిలో విజయదశమి వేడుకలు వైభవంగా ముగిశాయి.

## ఘనంగా కనకదుర్గ అమ్మవారి నిమజ్జనోత్సవం



**చిలుకూరు, అక్టోబర్ 21 (అక్షిత న్యూస్):** చిలుకూరు మండలవ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులపాటు విశేష పూజలందుకున్న కనకదుర్గ అమ్మవారి నిమజ్జనోత్సవాన్ని బుధవారం భక్తులు వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపులు భక్తజన సందోహం మధ్య ఉత్సాహంగా సాగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.నవరాత్రుల ముగింపు సందర్భంగా పలు గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను అలంకరించి, మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఊరేగింపులు నిర్వహించారు. మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాల్లో సందడి చేశారు. కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు అమ్మవారి నామస్మరణ చేస్తూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనగా, భక్తుల రాకతో ఆలయాలు, ఊరేగింపు మార్గాలు సందడిగా మారాయి. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన నిమజ్జన కార్యక్రమాలతో నవరాత్రి వేడుకలకు ముగింపు పలికారు. ఈ కార్యక్రమాల్లో దుర్గామాత భక్తులు, గ్రామస్తులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం పుణ్యకార్యం

### సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**అక్షిత న్యూస్ మునగాల:** అన్నదానం మహా పుణ్యకార్యమని నరసింహాపురం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో ఆకుపాముల గ్రామానికి చెందిన తాళ్లపాక బాబు తాళ్లపాక నాగేంద్రబాబుల సహకారంతో దసరా పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ పాల్గొని

ఆయన మాట్లాడుతూ పండుగల సందర్భంగా ఇలాంటి ఆశ్రమాల్లో ఉన్న అనాధలకువృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ అనాధ శరణాలయాలకు, వృద్ధాశ్రమాలకు అండగా నిలవాలనిదాతృత్వం గల దాతలు ముందుకు వచ్చి ఇలాంటి ఆశ్రమాలకు అవసరమైన వివిధ రకాల సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆకుపాముల ఉపసర్పంచ్ కేశగాని నాగేశ్వరరావు విలాస కవి రమేష్ రాజు, తాళ్లపాక ఉదయ్, తాళ్లపాక సిద్దు, పచ్చిపాల నరేష్, వీరబోయిన వినోద్, కారంగుల వీరస్వామిఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు

# అభాగ్యురాలికి ‘అమ్మానాన్న’ భరోసా...

### తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన 11 ఏళ్ల చిన్నారి అవలిక

### సోషల్ మీడియా వేదికగా స్పందించిన ‘మా అమ్మానాన్న ఫౌండేషన్

### దాతల చేయూతతో రూ.15 వేల ఆర్థిక సాయం, 50 కిలోల సన్నబియ్యం అందజేత...

**లోకేశ్వరం,అక్టోబర్ 21 అక్షిత న్యూస్ :** కన్నపేగును పంచిన అమ్మ ఆకస్మికంగా కన్నుమూయడంతో ఆ చిన్నారి లోకం చీకటిమయమైంది. ఆరేళ్ల కిందటే నాన్న దూరమవ్వగా, ఇప్పుడు అమ్మా లేకపోవడంతో ఆ పదకొండేళ్ల బాలిక ఒంటరైపోయింది. కనీసం కడసారి చూపునకు, అంత్యక్రియలకు కూడా చేతిలో చిల్లిగవ్వ లేని దయనీయ స్థితి. ఈ హృదయ విదారక ఘటన నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో చోటుచేసుకోగా.. మా అమ్మానాన్న ఫౌండేషన్’ దాతల సహకారంతో ఆ అభాగ్యురాలికి అండగా నిలిచింది.

భైంసా పట్టణంలోని బట్టి గల్లీకి చెందిన కనికరం





సాయినాథ్ ఆరేళ్ల క్రితం మృతి చెందారు. ఆయన భార్య గంగామణి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మూడు రోజుల క్రితం తుదిశ్వాస విడిచారు. దీంతో వారి ఏకైక కుమార్తె కనికరం అవలిక అనాథగా మిగిలింది. తల్లి అంత్యక్రియలు నిర్వహించేందుకు సైతం ఇబ్బంది పడుతున్న ఆ చిన్నారి దీనస్థితిని స్థానికుల ద్వారా తెలుసుకున్న ‘మా అమ్మానాన్న ఫౌండేషన్’ వ్యవస్థాపకుడు ఎం. ఆంజనేయులు వెంటనే స్పందించారు.

**కదిలిన దాతలు..**

బాలిక దుస్థితిని వివరిస్తూ ఆంజనేయులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా.. దాతలు పెద్దఎత్తున స్పందించారు. ఆదిలాబాద్, హైదరాబాద్, తిరుపతి, విజయవాడ, నిర్మల్, బాసర, లోకేశ్వరం తదితర ప్రాంతాల నుంచి ఉదారస్వభావులు ముందుకు వచ్చి రూ. 14,664 విరాళంగా అందజేశారు.

ఈ మొత్తానికి ఫౌండేషన్ తరఫున కొంత నగదును జతచేసి రూ. 15,000 చెక్కును తయారుచేశారు. దీనితో పాటు 50 కిలోల సన్నబియ్యం, నిత్యావసర సరుకులను స్థానిక బంధువులు, కాలనీవాసుల సమక్షంలో బుధవారం బాలికకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు సుంకేట పోశెట్టి, ఫౌండేషన్ డైరెక్టర్ ఎస్. ప్రకాష్, మునీరోద్దీన్, ముత్తన్న తదితరులు పాల్గొని చిన్నారికి ధైర్యం చెప్పారు. ఆపదలో ఉన్న బాలికను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్క దాతకు ఫౌండేషన్ చైర్మన్ ఎం. ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు...

## గ్యాస్ లీకేజీ ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చిలుకూరు, అక్టోబర్21(అక్షిత న్యూస్):** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వమని చాటుతూ 2015--2016 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ మిత్రుడు గుంజ శివకోటికి అండగా నిలిచారు. బేతవోలు గ్రామంలో ఇటీవల గ్యాస్ లీకేజీ కారణంగా ఇంట్లో మంటలు చెలరేగి శివకోటి, ఆయన తల్లి గాయపడిన విషయం తెలుసుకున్న మిత్రులు స్పందించి, తమ కు తోచినంత ఆర్థిక సాయం అందించారు. మిత్రుడి కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాన్ని గుర్తించిన బ్యాచ్ సభ్యులు పరస్పరం సహకరించుకుని మొత్తం రూ.14,600 సేకరించి శివకోటికి అందజేశారు. ఈ సహాయ కార్యక్రమంలో బాలురు, బాలికలు కలిసి పాల్గొని తమ స్నేహబంధాన్ని, సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఆపద సమయంలో బాధితులకు అండగా నిలవడం ద్వారా వారికి మనోధైర్యాన్ని కల్పించవచ్చని ఈ సందర్భంగా మిత్రులు తెలిపారు. కష్టకాలంలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ శివకోటి కుటుంబానికి అండగా నిలిచిన బ్యాచ్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.మిత్రుడి కష్టాన్ని తమ కష్టంగా భావించి స్పందించిన 2015--2016 బ్యాచ్ విద్యార్థుల సేవాభావంపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

## కరీంనగర్‌లో దుర్గాదేవి మండపాలను సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగరంలో శ్రీ దుర్గాదేవి శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పలు దుర్గాదేవి మండపాలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, దేశం మరియు రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా అశోక్ నగర్ లోని శ్రీ దుర్గా సేవా సమితి, టవర్ సర్కిల్లోని ఫ్రెండ్స్ అసోసియేషన్, కమాన్ వద్ద కమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవార్లకు మరియు నగునూరు శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని ఆలయంలో లోని దుర్గాదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ తో పాటు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, పలువురు బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో హోటల్ షాబు మృతి



**అక్షిత, మంథని ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని కేంద్రంలోని ప్రముఖ హోటల్ నిర్వాహకుడు షాబుద్దీన్ 70 బుధవారం రోజు మృతి చెందడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన షేక్ షాబుద్దీన్ 40 సంవత్సరాలుగా టిఫిన్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం తోపాటు మండలంలోని ప్రజల తో ఎంతో మమేకమై ప్రేమగా వివరించిన షాబుద్దీన్, గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురి కావడం జరిగింది. గత శనివారం రోజు తీవ్ర అస్తవ్యస్తకు గురైన షాబుద్దీన్ బుధవారం మండల కేంద్రంలోని తన స్వగృహంలో ఉదయం 11 గంటలకు మృతి చెందడం జరిగింది. షాబుద్దీన్ మృతి వార్త విన్న గ్రామస్తులు ప్రముఖులు వ్యాపార నిర్వాహకులు పెద్ద సంఖ్యలో వారి ఇంటికి చేరి కుటుంబాన్ని పరామర్శించి షాబుద్దీన్ పార్థీనా దేహానికి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సాయంత్రం మగ్రిబ్ నమాజ్ అనంతరం స్థానిక కబ్రిస్తాన్లో ఖబ్రస్తాన్ లో ఖనన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మృతుడు షాబుద్దీన్ కు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# నాన్న కష్టాలకు కూతురి విజయంతో గౌరవం!

### నీట్‌లో ప్రతిభతో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన తాడేవార్ నిఖిల

### విద్యార్థినిని సన్మానించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి



**లోకేశ్వరం,అక్టోబర్ 21 అక్షిత న్యూస్ :** కష్టాలు ఎన్నున్నా కూతురి చదువే తన జీవితానికి వెలుగునిస్తుందని నమ్మిన ఓ తండ్రి..తండ్రి పడుతున్న కష్టాలను దగ్గరగా చూసి, ఆయనకు గౌరవం తీసుకురావాలనే సంకల్పంతో చదువులో రాణించిన ఓ కుమార్తె.. ఈ ఇద్దరి జీవితాల్లో చోటుచేసుకున్న భావోద్వేగ ఘట్టమిది. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కిసాన్ గల్లీకి చెందిన తాడేవార్ కరుణాకర్ కుమార్తె తాడేవార్ నిఖిల సాధించిన విజయం పలువురికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

భైంసా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ విభాగంలో పోస్టుమార్టం నిర్వహించే వైద్యులకు సహాయకుడిగా తాడేవార్ కరుణాకర్ విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ ఉద్యోగంతో కుటుంబాన్ని పోషిస్తూ, తన కుమార్తె ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తండ్రి కష్టాలను దగ్గరగా చూస్తూ పెరిగిన నిఖిల కూడా ఆయన ఆశయాన్ని తన లక్ష్యంగా మార్చుకుంది. వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పట్టుదలగా చదివి నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచింది. తెలంగాణ రాష్ట్రంలో మంచి మార్కులు సాధించి, కొడంగల్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సంపాదించింది. ఒకవైపు ఆసుపత్రి మార్చురీ విభాగంలో విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న తండ్రి.. మరోవైపు వైద్యురాలిగా ఎదగాలనే లక్ష్యంతో కష్టపడి చదివిన కుమార్తె. వీరి ప్రయాణం తల్లిదండ్రుల కష్టాలను అర్థం చేసుకుని, వారి కలలను నెరవేర్చాలనే తపనకు నిదర్శనంగా నిలుస్తోంది. తండ్రి వృత్తి చిన్నదా, పెద్దదా అన్నది కాకుండా, కుటుంబం కోసం ఆయన పడుతున్న శ్రమను గుర్తించి, ఆయనకు గర్వకారణంగా నిలవాలనే నిఖిల సంకల్పం ఆమె విజయానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. తాడేవార్ నిఖిల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన విషయం తెలుసుకున్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆమెను ఘనంగా సన్మానించి అభినందించారు. సాధారణ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న కరుణాకర్ కుమార్తె వైద్య విద్యలో సీటు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు, కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావడం గర్వకారణమని, విద్యతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. నిఖిల భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఆమె తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా, ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి సైతం తాడేవార్ నిఖిల సాధించిన విజయాన్ని అభినందిస్తూ ఆమెను సన్మానించారు. కష్టపడి చదివి వైద్య విద్యలో సీటు సాధించడం గర్వకారణమని పేర్కొంటూ, నిఖిల భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. కుమార్తె ఉన్నత విద్య కోసం కృషి చేసిన తండ్రి కరుణాకర్‌ను కూడా అభినందించారు. తండ్రి కష్టానికి కూతురి విజయమే నిజమైన గౌరవం. మార్చురీ విభాగంలో వైద్యులకు సహాయకుడిగా పనిచేస్తున్న కరుణాకర్ కుమార్తె భవిష్యత్తులో తెల్లకోటు ధరించి వైద్యురాలిగా ప్రజలకు సేవ చేయబోతుండటం ఆ కుటుంబానికి మధురమైన గర్వకారణం. తాడేవార్ నిఖిల సాధించిన ఈ విజయం కష్టపడి చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చని నిరూపించడమే కాకుండా, తల్లిదండ్రుల త్యాగాలను గుర్తించి వారి కలలను సాకారం చేయాలనుకునే ప్రతి విద్యార్థికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది...

## తుల్జాపూర్ భవాని మాత సన్నిధిలో తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్

### తుల్జాపూర్ భవాని మాత సన్నిధిలో తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు

### తాండూరు ప్రజల సుఖసంతోషాలు, ఆయు రారోగ్యాలు, పట్టణ అభివృద్ధి కోసం అమ్మవారికి ప్రార్థనలు



**తాండూరు అక్షిత ప్రతినిధి:** మహా రాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తుల్జాపూర్‌లో కొలువుదీరిన శ్రీ భవాని మాతను తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజా బాల్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.

అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. తాండూరు పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆయు రారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లి విరియాలని, అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తాండూరు పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, కోరుకున్నట్లు పేర్కొన్నారు.

ప్రజల సంక్షేమం, పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని, ప్రజలందరికీ మంచి జరగాలని, భవాని మాతను వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## దసరా ఉత్సవ కమిటీ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: శ్రీపతి బాపు



**అక్షిత, మంథని ప్రతినిధి:** పేదల పుట్టగొట్టి లక్షల రూపాయలు వసూలు చేసి సాంప్రదాయాన్ని పాటించకుండా వ్యవహరించిన మహాదేవపూర్ దసరా ఉత్సవ కమిటీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు. బుధవారం రోజు మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు మాట్లాడుతూ పేద ప్రజలకు చెందాల్సిన ఇసుక క్వారీ సీరియల్ డబ్బులు వారి కాదని రెండు ఇసుక క్వారీల డబ్బులు ఉత్సవాల పేరిట వసూలు చేశారని, అలాగే మండల కేంద్రంలోని బెల్ట్ షాపులను కూడా వదలకుండా దసరా ఉత్సవాల పేరుతో సుమారు 13 లక్షల రూపాయల వరకు వసూలు చేయడం

ఏమిటని ప్రశ్నించారు. దసరా పేరుతో ఉత్సవ కమిటీ పెద్ద మొత్తంలో వసూళ్లు చేసి, సంస్కృతి కార్యకమణాలకు బదులు రికార్డింగ్ డాన్స్ లాంటి ఏర్పాటు చేయడం బాధాకరమని అన్నారు. అలాగే దసరా ఉత్సవాల్లో ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమాలను సమయస్ఫూర్తిని పాటించకుండా, కాంగ్రెస్ పార్టీ నాయకుని కొరకు అర్ధరాత్రి వరకు వేచి ఉంది నాయకుడు వచ్చిన తర్వాత కార్యక్రమాలను కొనసాగించడం యావత్ ప్రజలను దసరా ఉత్సవ కమిటీ అవమానించేలా చేసిందని, దసరా ఉత్సవాల పేరుతో భారీ మొత్తంలో వసూలు చేసిన డబ్బులు పాతాలుగా పంచుకున్నారని మండల కేంద్రంలో ప్రజలంతా చెప్పుకుంటున్నారని, ప్రజలు ఇప్పటికైనా ఇలాంటి వ్యవహారాలను చేపట్టే వారిని గుర్తుపెట్టుకోవాలని కోరారు. శ్రీపతి బాబు. ఈ సమావేశంలో

ఓడేటి రవీందర్ రెడ్డి,లింగాల రామయ్య,వెన్నంపల్లి మహేష్, అడప మల్లయ్య, ఆయిల్ల సమ్మయ్య,దుర్గం పోచం,దాసరి సమ్మయ్య,శ్రీపతి అర్జున్,చేకూర్తి శ్రీనివాస్,ఇస్తియాక్, మెరుగు శేఖర్,చిలుక రమేష్,చింతకుంట్ల సతీష్,గోమాస రాజబాపు,లింగాల కోటయ్య,తోట మనోజ్ తదితరులు పాల్గొన్నారు.